# వార్షిక తనిఖీలలో భాగంగా బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.






గురువారం 16 జూలై 2026 పేజీలు :

## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీలు

# సహకరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూలై 15:--**

జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం(ఎస్ఐఆర్)ను విజయవంతంగా నిర్వహించి, తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించి, రాజకీయ పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై - మిగతా3లో

# గో ఆధారిత వ్యవసాయంతో సుస్థిర భవిష్యత్‌కు బాటలు

### విషరహిత ఆహారం కోసం ప్రకృతి వ్యవసాయమే పరిష్కారం
### రైతులకు కొత్త దిశగా నేచురల్ ఫార్మింగ్ కేంద్రం ప్రారంభం
### తూప్రాన్ ఎంపీడీవో తేలు శాలిక, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) జూలై 15:**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో వాసన్ స్వచ్ఛంద సంస్థ, టాటా గ్రూప్ సహకారంతో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ కేంద్రాన్ని తూప్రాన్ ఎంపీడీవో తేలు శాలిక, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ సంయుక్తంగా - మిగతా3లో

# “హల్దీ రైతుల కన్నీళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం”



### హల్దీ రైతుల పంటలను కాపాడండి..!
### కొండపోచమ్మ సాగర్ నుంచి వెంటనే నీళ్లు విడుదల చేయాలి..!
### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ మండిపాటు..!
### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి
### బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్

# విమర్శలు చేసే ముందు జాగ్రత్త విట్టల్ దట్ రెడ్డి ఖబర్దార్

పూటకో పార్టీ మార్చే విట్టల్ రెడ్డికి ప్రతాపరెడ్డిని విమర్శించే హక్కు లేదు
దమ్ముంటే చెట్ల గౌరారం రంగయ్యపల్లి అగర్వాల్ పరిశ్రమపై పోరాడు
బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపూర్ శేఖర్ గౌడ్



**మనోహరాబాద్, జూలై 16 ( ప్రజా జ్యోతి )** మండలంలోని చెట్ల గౌరారం రంగయ్యపల్లి గ్రామానికి ఆనుకొని ఉన్న ఎమ్మెస్ అగర్వాల్ స్టీల్ పరిశ్రమ కాలుష్యం వెదజల్లుతుంటే పార్టీలకు అతీతంగా పోరాడాల్సింది పోయి మాజీ ఎఫ్ డి సి చైర్మన్ మీద అసత్య ఆరోపణలు చేస్తున్న విట్టల్ రెడ్డికి విమర్శించే హక్కు లేదని బుధవారం, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హిమాంపూర్ శేఖర్ గౌడ్ విలేకరుల సమావేశంలో తెలిపారు.7 వ తేదీన ప్రజాభిప్రాయ సేకరణ పరిశ్రమ విస్తరణ కోసం పోలీస్ పారి బందోబస్తు ప్రజాభిప్రాయన సేకరణ చేపడుతుంటే అది తెలుసుకున్న ప్రతాప్ రెడ్డి అక్కడికొచ్చే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారని శేఖర్ గౌడ్ అన్నారు. ఇది ఇలా ఉంటే ప్రజలు లేకుండానే ప్రజాభిప్రాయ సేకరణ చేయొద్దని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చామని సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ మరొక్కసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపడతామని తెలిపినట్లు శేఖర్ గౌడ్ అన్నారు. 12వ తేదీన రంగయ్యపల్లి చెట్ల గౌరారం గ్రామ ప్రజలతో రంగయ్యపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టారు. కల్మషం లేని ప్రతాప్ రెడ్డి ప్రజల కోసం పోరాడుతుంటే అసత్య ఆరోపణలు చేస్తున్న కొందరు కాంగ్రెస్ నాయకులు ఖబర్దార్ అంటూ శేఖర్ గౌడ్ హెచ్చరించారు. స్టీల్ పరిశ్రమ ఎత్తివేసేంతవరకు పార్టీలకు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఇకమీదట ప్రతాప్ రెడ్డి పై విట్టల్ రెడ్డి, అసత్య ఆరోపణలు చేస్తే జాగ్రత్త ఖబర్దార్ అంటూ శేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ బండ సర్పంచ్ లక్ష్మణ్ సింగ్, మాజీ సర్పంచ్ అర్జున్, ఉప సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణు కుమార్, పంజాబీక్షపతి, సురేష్, పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డ్‌తో జిల్లా ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వెల్దుర్తి విద్యార్థినులు

కరాటేలో ప్రపంచ రికార్డు..
మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, తూప్రాన్ డీఎస్పీ జే నరేందర్ గౌడ్




**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 15:** మెదక్ జిల్లా వెల్దుర్తిలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరోసారి తన ప్రతిభను చాటుకుంది. కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం సీఈసీ విద్యార్థినులు సంద్రి నైనిషా వెల్దుర్తి, ఎర్రోళ్ల వైష్ణవి శేరిలా లు 2026 ఏప్రిల్ 26న హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే మహోత్సవంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించి అపూర్వ ఘనతను సొంతం చేసుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో వివిధ దేశాలకు చెందిన సుమారు 1,500 మంది కరాటే క్రీడాకారులు పాల్గొనగా, తెలంగాణ తరపున వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు విజయకేతనం ఎగురవేయడం విశేషం. ఈ అరుదైన విజయాన్ని గుర్తిస్తూ మెదక్ జిల్లా జాయింట్ కలెక్టర్ నాగేష్, తూప్రాన్ డీఎస్పీ జే నరేందర్ గౌడ్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి మాధవిలు విద్యార్థినులను ఘనంగా సన్మానించి అభినందించారు.అనంతరం కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థినులను ఘనంగా సత్కరించారు. వారి విజయాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అధికారులు ఆకాంక్షించారు.

## గో ఆధారిత వ్యవసాయంతో సుస్థిర భవిష్యత్‌కు బాటలు

-మొదటిపేజీ తరువాయి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో తేలు శాలిక మాట్లాడుతూ, రసాయన ఎరువులపై ఆధారపడే వ్యవసాయాన్ని క్రమంగా తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. భూమి సారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి సహజ వ్యవసాయమే ఉత్తమ మార్గమని తెలిపారు. సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ, అధిక దిగుబడుల కోసం రసాయనాల వినియోగం పెరగడం వల్ల పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహజ వ్యవసాయం అవసరమని పిలుపునిచ్చారు.
ఎంపీఓ సతీష్ మాట్లాడుతూ, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం భవిష్యత్ తరాలకు సురక్షితమైన ఆహారం, సుస్థిరమైన వ్యవసాయ వ్యవస్థను అందిస్తుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్, ఉప సర్పంచ్ స్వామి, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, వాసన్ కోఆర్డినేటర్లు వినయ్, బసవరాజు, పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ వీవోఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేపై బీఎల్‌వోలకు తహసీల్దార్ కీలక సూచనలు

వెల్దుర్తి మండలంలో ఎస్ఐఆర్ సర్వేపై స్పెషల్ ఫోకస్..



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 15:** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, కుకునూర్, మన్నేవారి జలాల్‌పూర్, మంగళపర్తి గ్రామాల్లో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వేను తహసీల్దార్ జయలక్ష్మి, ఆర్ఐ నర్సింగరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు పలు కీలక సూచనలు చేస్తూ, జూలై 20 లోపు ఎస్ఐఆర్ సర్వేను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు ఉన్న ప్రతి ఒక్కరూ ఎస్ఐఆర్ ఫారాలను తప్పనిసరిగా నింపి, ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## “హల్దీ రైతుల కన్నీళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం”

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూలై 15:** హల్దీ పరివాహక ప్రాంత రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ ప్రాజెక్టుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం వెల్దుర్తి మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు.హల్దీ పరివాహక ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని, రైతులు ఎంతో ఆశతో వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు పంచభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ ప్రాజెక్టులోకి వెంటనే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామని, కానీ ప్రస్తుతం రైతుల సమస్యలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. విలేకరుల సమావేశం అనంతరం బీఆర్ఎస్ నాయకులు గజ్వేల్‌కు వెళ్లి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్ రెడ్డిలను కలిసి పరిస్థితిని వివరించినట్లు తెలిపారు. అనంతరం కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించి అక్కడి నీటి లభ్యతను పరిశీలించి, రైతులకు సాగునీరు అందేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నాయకుల ఈ డిమాండ్‌పై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో హల్దీ పరివాహక ప్రాంత రైతులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రంగి కృష్ణ, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్, తోట నరసింహులు, వేన్నవరం శ్రీనివాస్ రెడ్డి, జెగ్గా అశోక్ గౌడ్, గ్యాస్ శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేల్లి పలువురికి తీవ్ర గాయాలు





మనోహరాబాద్ మండలంలో గ్యాస్ లీకేజీతో

ముగ్గురు పరిస్థితి విషమం ఇద్దరికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

అగ్నిప్రమాదం -- ఇద్దరి పరిస్థితి విషమం

**మనోహరాబాద్, జూలై 15 ( ప్రజా జ్యోతి )** మండలం లో నీ పరిఖిబండ గ్రామ శివారులో మంగళవారం,రాత్రి సుమారు 9:30 గంటలకు గ్యాస్ లీకేజీ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు వ్యక్తులు గాయపడగా, వారిలో లాలన్కుమార్ మహతో సంజయ్ కుమార్ మహతోలకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ముగ్గురు కూడా గాయపడి చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ప్రాథమిక విచారణలో ఖమ్మం జిల్లాకు చెందిన జగదీష్ అనే వ్యక్తి ఇల్లుఅద్దెకు తీసుకున్న గదిలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల నుంచి ఇతర సిలిండర్లకు అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించబడింది. ఘటన జరిగిన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు కలిసి వంట చేసుకుంటుండగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ప్రమాదం జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనలో రాజేష్ కుమార్, లాలన్ కుమార్ మహతో, ధరంనాథ్ మహతో, గంగారం మహతో, సంజయ్ కుమార్ మహతో గాయపడ్డారు. గాయపడిన వారిని తొలుత తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం కొంపల్లిలోని రష్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారంతా అక్కడ చికిత్స పొందుతున్నారు. గయపడిన వారందరూ బీహార్ రాష్ట్రానికి చెందినవారని, జగదీష్ వద్ద గ్యాస్ రీఫిల్లింగ్ పనుల కోసం వచ్చిన కార్మికులని ప్రాథమిక విచారణలో తెలిసింది. బలరామ్ మహతో ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడుతోంది. అలాగే గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా రీఫిల్లింగ్ నిర్వహిస్తున్న జగదీష్పై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు. సంఘటన సమాచారం అందుకున్న వెంటనే తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ గారు మరియు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గారు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. గాయపడిన వారి పరిస్థితిపై ఆరా తీసి, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది దానిపై పోలీసులు విచారణ జరుగుతుంది.

# సమీప భవిష్యత్లో ఉన్నతమైన పదవి చేపట్టాలి

**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 15 :** సౌమ్య శీలి,మృదు స్వభావి,తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్పర్సన్ బండి రమేష్ సమీప భవిష్యత్తులోనే ఉన్నతమైన పదవి చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు,తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరి హన్మంత్ రావు పేర్కొన్నారు.హైదరాబాద్ నగరంలోని కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో వేలాది మందిగా తరలివచ్చిన అభిమానులు,వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు,శ్రేణులు,బంధువుల సమక్షంలో అభిమానుల కేరింతల మధ్య బుధవారం తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్ పర్సన్,టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా అంగరంగా వైభవంగా జరిగాయి.ఈ జన్మ దిన వేడుకలకు తెలంగాణ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాల్ అలాగే మల్టీ ప్లెక్సెస్ వ్యాపార భాగా స్వామి అయిన కల్లూరి హనుమంత్ రావు,మరో వ్యాపార భాగస్వామి తేరాల విరుపక్షా,వారి ఉమ్మడి స్నేహితుడు,బండి రమేష్ ముఖ్య అనుచరుడు రఘునాథ్ రెడ్డి తదితర పెద్దమనుషులు బండి రమేష్ జన్మదిన వేడుకలు హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. భగవంతుని అనుగ్రహం తో బండి రమేష్ నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఆ తర్వాత ఏర్పాటుచేసిన భారీ కేకును ఆయన పలు రాజకీయ పక్షాల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అభిమానుల కోలాహలం,పటాకుల భారీ శబ్దాల మధ్యాన,బెలూన్లు ఎగరవేసి,కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీపీసీసీ



ఉపాధ్యాక్షులు,కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ తనకు పదవి రావడం గొప్పతనం కాదని ఇచ్చిన పదవికి వన్నె తీసుకు వచ్చే విధంగా పనిచేస్తానన్నారు.కమ్మ సామాజిక వర్గమే కాదు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా ముందుకు వెళ్లేందుకు తన వంతు తోడ్పాటున అందిస్తానని బండి రమేష్ పునరుద్ఘాటించారు. ఈ జన్మదినం కార్యక్రమంలో బండి రమేష్ కుటుంబ సభ్యులు పలు రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు,నాయకులు,ఆయన అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు.

## డాకూర్ సబ్స్టేషన్లో భద్రతా ఏర్పాట్లపై ఏఈ శ్రీనివాస్ క్షేత్రస్థాయి తనిఖీ

నిర్వహణ, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలపై సమగ్ర పరిశీలన

ఆపరేటర్ల సేవలను అభినందించిన ఏఈ





**అందోల్ (ప్రజాజ్యోతి):** విద్యుత్ సబ్స్టేషన్లలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలవుతున్నాయా, నిర్వహణ సక్రమంగా జరుగుతోందా అనే అంశాలపై అందోల్--జోగిపేట విద్యుత్ డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) శ్రీనివాస్ డాకూర్ 33/11 కేవీ సబ్స్టేషన్ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా యార్డ్ పరిశుభ్రత, కలుపు మొక్కల తొలగింపు, యార్డ్లో రాత్రి వేళల్లో లైటింగ్ సక్రమంగా పనిచేస్తుందా, ఆపరేషన్కు సంబంధించిన రెడ్ అలారాలు సరిగా అందుతున్నాయా, సబ్స్టేషన్లోని కంట్రోల్ రూం పరిశుభ్రత, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్స్టేషన్ ఆపరేటర్ మాణిక్యంతో మాట్లాడి రోజువారీ నిర్వహణ, పరికరాల పనితీరు, ఎదురయ్యే సమస్యలు, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పరికరాల నిర్వహణపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఏఈ శ్రీనివాస్ సూచించారు. చిన్నచిన్న లోపాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. సబ్స్టేషన్ను పరిశుభ్రంగా ఉంచుతూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న డాకూర్ సబ్స్టేషన్ ఆపరేటర్ల బృందాన్ని ఏఈ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేలా కృషి చేయాలని సూచించారు.

## ఎస్ఐఆర్ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రజల్లో విస్తృత అవగాహన ఏర్పడిందని, అధికారులు నిబద్ధతతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ వంద శాతం పూర్తయ్యిందన్నారు.ఇప్పటివరకు సగటున 55 శాతం ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తైందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్లో 73 శాతం, ఆందోల్లో 65 శాతం, జహీరాబాద్లో 61 శాతం, సంగారెడ్డిలో 54 శాతం, పటాన్చెరులో 35 శాతం డిజిటైజేషన్ పూర్తయిందన్నారు. నిర్ణీత సమయంలో గా జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియను పూర్తిచేసే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడంతో పాటు నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో హెల్ప్డెస్క్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లను చైతన్యపరిచి బి ఎల్ వో లకు సహకరించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, ఆర్డీఓ రాజేందర్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కంది గ్రామంలో ఘర్షణ..

# కారుతో ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**సంగారెడ్డి (ప్రజా జ్యోతి):** కంది గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో జరిగిన ఘర్షణ విషాదాంతమైంది. చిన్నపాటి వాగ్వాదం చివరకు ఒకరి మృతికి దారితీసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం, జూలై 14, 2026 అర్ధరాత్రి సుమారు 11:30 గంటల సమయంలో, కంది గ్రామానికి చెందిన కాశీపురం ఆంజనేయులు తన టూ07జీ8776 ఎర్టిగా కారులో వెళ్తుండగా, రోడ్డుపై నిలబడి ఉన్న బూడిద చక్రితో "రోడ్డుపై ఇలా ఉంటే కారు ఎలా వెళ్తుంది" అనే విషయంపై వాగ్వాదం జరిగింది. ఈ సమయంలో అక్కడికి వచ్చిన చక్రి తండ్రి బూడిద రమేష్ "నా కొడుకుతో ఎందుకు గొడవ పడుతున్నావు" అని ప్రశ్నించడంతో వివాదం మరింత తీవ్రమైంది. ఆరోపణల ప్రకారం, కాశీపురం ఆంజనేయులు కారును ముందుకు తీసుకెళ్లి, కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి బూడిద రమేష్‌ను కారుతో ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన రమేష్‌ను స్థానికులు వెంటనే బాలాజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించగా, ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళు_న్న సమయంలో మార్గమధ్యలో రమేష్ మృతి చెందినట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, రాత్రి సుమారు 1:30 గంటలకు నిందితుడు కాశీపురం ఆంజనేయులును అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

నిందితుడి వివరాలు:



పేరు: కాశీపురం ఆంజనేయులు

తండ్రి పేరు: మలకయ్య

వయస్సు: 43 సంవత్సరాలు

కులం: ఎస్సీ (మాదిగ)

వృత్తి: స్వయం ఉపాధి

నివాసం: కంది గ్రామం

ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి, పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# చెర్లగోపులారంలో రూ.8 లక్షల సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** కొండాపూర్ మండలం చెర్లగోపులారం గ్రామంలో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని అన్నారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేసి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితులను గమనిస్తున్నారని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్



కాసాల బుచ్చిరెడ్డి , పార్టీ అధ్యక్షులు మ్యాకం విఠల్ , కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్ , శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య , ప్రేమ నందం , ప్రకాష్ , అమరేందర్ రెడ్డి , కృష్ణ మూర్తి , స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** సబ్‌స్టేషన్ లో నిర్వహించనున్న అత్యవసర మరమ్మత్తు పనుల కారణంగా నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉమ్మడి జిన్నారం మండలంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుమ్మడిదల ఏడీఈ దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.

మరమ్మత్తు పనుల నేపథ్యంలో గుమ్మడిదల, జిన్నారం, బొంతపల్లి, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ, సోలార్ పరిశ్రమ, సోలక్‌పల్లి, శివనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలు, నివాస ప్రాంతాలు,



పారిశ్రామిక ప్రాంతాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ముబీనా బేగం మృతికి సంతాపం

**అంత్యక్రియల కోసం రూ.6 వేల ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ సునీతా మహిపాల్**

**అందోల్, (ప్రజాజ్యోతి):** కన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన బంటు షర్ఫొద్దిన్ కుటుంబం ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. షర్ఫొద్దిన్ భార్య ముబీనా బేగం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ముబీనా బేగం మృతితో కన్సాన్‌పల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ సునీతా మహిపాల్ ముబీనా బేగం పార్థివ దేహానికి నివాళులర్పించి, షర్ఫొద్దిన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ నష్టాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ అల్లా ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ముబీనా బేగం అంత్యక్రియల నిర్వహణ కోసం తన వ్యక్తిగతంగా రూ.6,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు కూడా ముబీనా బేగం మృతికి సంతాపం ప్రకటిస్తూ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంపై రాజకీయ పార్టీలతో ఆర్డీఓ సమీక్ష

**అందోలు--జోగిపేట ఆర్డీఓ కార్యాలయంలో అన్ని పార్టీల సమావేశం**



**అందోలు (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయడంపై అందోలు--జోగిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) రమేష్ బాబు రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, దరఖాస్తుల స్వీకరణ, ఓటరు జాబితా సవరణ పనులు, బూత్ స్థాయిలో చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా, మార్పులు--చేర్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను గడువులోగా సమర్పించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీల ప్రతినిధులను ఆర్డీఓ కోరారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభిప్రాయాలు, సూచనలను వెల్లడించారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో ఉండాలి

**నియోజకవర్గాల వారీగా హెల్ప్‌డెస్క్‌ల వివరాలు విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**

సంగారెడ్డి ప్రజా జ్యోతి జులై 15:-ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)లో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను ఆలస్యం చేయకుండా సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ బిఎల్ఓ), బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించేందుకు జిల్లాలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బి ఎల్ ఓ లు, బి ఎల్ వో సూపర్వైజర్లు, హెల్ప్ డెస్క్ లో నియమించబడిన సిబ్బంది పేర్లు, హోదాలు, మొబైల్ నంబర్లను ప్రజల వినియోగార్థం విడుదల చేసినట్లు తెలిపారు. ఓటర్లందరూ తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించి, సంబంధిత అధికారులకు అందజేసి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

**హెల్ప్ డెస్క్ ల వివరాలు, సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ వివరాలు:**

జిల్లా స్థాయి హెల్ప్‌డెస్క్
జిల్లా ఎన్నికల అధికారి ఌ కలెక్టర్ కార్యాలయం, సంగారెడ్డిలి
జి. ప్రశాంత్ (ఆపరేటర్), డీఆర్డీఓ కార్యాలయం
సెల్: 8106046979

35--నారాయణఖేడ్ నియోజకవర్గంలి
సబ్ కలెక్టర్ కార్యాలయం, నారాయణఖేడ్ -- వి. ప్రవీణ్, సి ఓ -- 9494168579
తహసీల్దార్ కార్యాలయం, నారాయణఖేడ్ -- ఎం. శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ -- 9381588201
ఎం. సుధాకర్, జూనియర్ అసిస్టెంట్ -- 9177324845
మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, నారాయణఖేడ్ -- కృష్ణ, వార్డు ఆఫీసర్ -- 9652132943
తహసీల్దార్ కార్యాలయం, కంగ్టి -- కె .సంజీవ్, సి ఓ-- 9959990003
కల్హేర్ -- తహసీల్దార్ కార్యాలయం, లక్ష్మణ్, జి.పి.ఓ.,- 9581082080
మనూర్ తహసీల్దార్ కార్యాలయం -- జి. విఠల్ రెడ్డి, సి ఓ -- 9398484128
తహసీల్దార్ కార్యాలయం, నాగల్‌గిద్ద -- ఈ. సునీత, రెవెన్యూ అసిస్టెంట్ -- 7671832733
తహసీల్దార్ కార్యాలయం, నిజాంపేట్ -- మనోహర్, గిర్దావర్ -- 8096661403
తహసీల్దార్ కార్యాలయం, సిర్గాపూర్ -- రామకృష్ణ, ఎఫ్ టిఎస్ 50 -- 7660918609
తహసీల్దార్ కార్యాలయం, శంకరంపేట్ (ఏ) -- వీరమణి, జూనియర్ అసిస్టెంట్ -- 9553332868

36--అందోల్ (ఎస్సీ) నియోజకవర్గంలి
ఆర్డీఓ కార్యాలయం, అందోల్-జోగిపేట్ -- ఎం. మహిపాల్, జూనియర్ అసిస్టెంట్ --9177363464
తహసీల్దార్ కార్యాలయం, అల్లాదుర్గం -- పి. సాయిలు, జూనియర్ అసిస్టెంట్ -- 8121238427
తహసీల్దార్ కార్యాలయం, అందోల్ -- వినయ్, ఆపరేటర్ -- 6300335220
తహసీల్దార్ కార్యాలయం, చౌటకూర్ -- సత్యనారాయణ, ఊూ -- 9912367393
తహసీల్దార్ కార్యాలయం, మునిపల్లి -- చందు, ఆపరేటర్ -- 9948434188
తహసీల్దార్ కార్యాలయం, పుల్కల్ -- జి. వంశీకృష్ణ, రికార్డు అసిస్టెంట్ -- 9550365624



తహసీల్దార్ కార్యాలయం, రాయికోడ్ -- సుధాకర్, ఆపరేటర్ -- 9441851322
తహసీల్దార్ కార్యాలయం, రేగోడ్ -- రాములు, జిపిఓ-- 9676184247
తహసీల్దార్ కార్యాలయం, టేక్మాల్ -- ఉదయ్ తేజ, జూనియర్ అసిస్టెంట్ -- 9492093208
తహసీల్దార్ కార్యాలయం, వట్‌పల్లి -- ఆనంద్, ఆపరేటర్ -- 9014930161
ఎంపీడీఓ కార్యాలయం, అందోల్ -- రవిశంకర్, ఆపరేటర్ -- 9493978145
మున్సిపల్ కార్యాలయం, అందోల్-జోగిపేట్ -- లక్ష్మీనారాయణ, ఆపరేటర్ -- 9492651600

38--జహీరాబాద్ (ఎస్సీ) నియోజకవర్గం
ఆర్డీఓ కార్యాలయం, జహీరాబాద్ -- అనిత, జూనియర్ అసిస్టెంట్ -- 7995034779
తహసీల్దార్ కార్యాలయం, జహీరాబాద్ -- విజయమ్మ, జూనియర్ అసిస్టెంట్ -- 9959229159
మున్సిపల్ కార్యాలయం, జహీరాబాద్ -- మైతాబ్, జూనియర్ అసిస్టెంట్ -- 9010209162
తహసీల్దార్ కార్యాలయం, న్యాల్‌కల్ -- రాజేందర్, రికార్డు అసిస్టెంట్ -- 6303529975
తహసీల్దార్ కార్యాలయం, కోహీర్ -- మాన్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ -- 8074834183
తహసీల్దార్ కార్యాలయం, ఝరాసంగం -- ఐజాజ్, జూనియర్ అసిస్టెంట్ -- 9959898706
తహసీల్దార్ కార్యాలయం, మొగుడంపల్లి -- విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ -- 9848169844

లి39--సంగారెడ్డి నియోజకవర్గంలి
ఆర్డీఓ కార్యాలయం, సంగారెడ్డి -- మల్లేశం ( ఈపిఐసి) -- 9908193082

తహసీల్దార్ కార్యాలయం, సంగారెడ్డి -- జె. జ్యోతి -- 9908083032

తహసీల్దార్ కార్యాలయం, కంది -- రామాదేవి, సీనియర్ అసిస్టెంట్ -- 9000516253

తహసీల్దార్ కార్యాలయం, కొండాపూర్ -- సి. రమేష్ -- 9985442495

తహసీల్దార్ కార్యాలయం, సదాశివపేట -- అనంతయ్య, సీనియర్ అసిస్టెంట్ ( ఈపిఐసి) -- 9666685757

మున్సిపల్ కార్యాలయం, సదాశివపేట -- సరిత జూనియర్ అసిస్టెంట్ -- 7396744800

మున్సిపల్ కార్యాలయం, సంగారెడ్డి -- భవాని -- 8790783438
శివానంద స్వామి 9491228388

మున్సిపల్ ఆఫీస్, సంగారెడ్డి - స్వాతి సీనియర్ అసిస్టెంట్
7702797454

ఎంపీడీఓ కార్యాలయం, సంగారెడ్డి -- జగన్ -- 9110588069

40--పటాన్‌చెరు నియోజకవర్గం
తహసీల్దార్ కార్యాలయం, పటాన్‌చెరు -- టి. శ్రీనివాస్ 9010849975

తహసీల్దార్ కార్యాలయం, అమీన్‌పూర్ -- అమరేందర్ రెడ్డి -- 08455-295005

తహసీల్దార్ కార్యాలయం, రామచంద్రాపురం -- దశరథ్, జూనియర్ అసిస్టెంట్ -- 9949644171

తహసీల్దార్ కార్యాలయం, గుమ్మడిదల -- శివశంకర్, జూనియర్ అసిస్టెంట్ -- 9052299687
తహసీల్దార్ కార్యాలయం, జిన్నారం -- మహ్మద్ మౌలాలి -- 9000213155
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-47, అమీన్‌పూర్ (సిఎంసి) -- గోపాల్ -- 9440954722
డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, సర్కిల్-46, పటాన్‌చెరు (సిఎంసి) -- నవోద్ రెడ్డి -- 9948727432
మున్సిపాలిటీ, ఇస్నాపూర్ -- డి. శ్రీనివాస్ 9866485654
మున్సిపాలిటీ, ఇంద్రేశం -- కవిత -- 9000934461
మున్సిపాలిటీ, జిన్నారం -- ఎం. రత్నమణిలిలి
మున్సిపాలిటీ, గడ్డపోతారం -- నవీన్ -- 9642687472
మున్సిపాలిటీ, గుమ్మడిదల -- సాయి -- 8143656334
ఎంపీడీఓ కార్యాలయం, పటాన్‌చెరు -- వెంకటేశం -- 9908299986

హెల్ప్ డెస్క్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.
జిల్లాలోని ఓటర్లందరూ తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాలను అన్ని వివరాలతో పూరించి, సంబంధిత బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో నిర్ణీత గడువులోగా అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# వట్పల్లి మండలంలో జోరుగా ఎస్ఐఆర్ కార్యక్రమాలు

**గట్టుపల్లి, మేడికుంద. పోతులబోగుడ గ్రామాల్లో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వజనాల విశ్వాస్**

**అందోల్, (ప్రజాజ్యోతి):** వట్పల్లి మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు షాద్‌నగర్ గట్పల్లి, మేడికుంద, పోతులబోగుడ గ్రామాల్లో బుధవారం ఎస్ఐఆర్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజనాల విశ్వాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో పూర్తి చేసి సంబంధిత బీఎల్వో లకు అందజేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా పార్టీ నాయకులు, బీఎల్వోలు లేదా అధికారులను వెంటనే సంప్రదించాలని తెలిపారు. చదువుకున్న యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రజలకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏ లు సమన్వయంతో పనిచేయాలని విశ్వాస్ సూచించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ అర్హులందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో మాజీ మండల అధ్యక్షుడు



ప్రతాప్ రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూరి రావు, వట్పల్లి సర్పంచ్ రవీందర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు వినయ్ గౌడ్, మండల యువజన అధ్యక్షుడు వెంకట్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హబీబుద్దీన్, మాజీ సర్పంచ్ శివచరణ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాలను వెంటనే బీఎల్ఓలకు అందజేయాలి

**-- మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి**

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, జూలై 15: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాలు ఈఎఫ్ సమర్పణకు గడువు సమీపిస్తున్నందున, మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన ప్రతి ఓటరు ఆలస్యం చేయకుండా తమ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ బిఎల్ఓకు అందజేయాలని నారాయణఖేడ్ మున్సిపల్ కమిషనర్ వి. ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బీఎల్ఓలతో కలిసి ఓటర్లతో మాట్లాడుతూ..పూర్తిగా నింపిన ఎన్యుమరేషన్ ఫారం ఈఎఫ్ తో పాటు ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్ సైజు ఫోటో, అవసరమైన సంబంధిత ధృవపత్రాలను జత చేసి తమ పరిధిలోని బిఎల్ఓకు సమర్పించాలని సూచించారు. గడువులోగా వివరాలు సమర్పించని పక్షంలో అందుబాటులో ఉన్న సమాచారంతోనే బిఎల్ఓలు ఫారాలను పూర్తి చేయాల్సి వస్తుందని తెలిపారు. అలాగే అవసరమైన వివరాలు, పత్రాలు ఆలస్యంగా అందజేస్తే ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కాకపోవడం లేదా అవసరమైన సవరణలు పూర్తికాకపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఓటర్లు తమ బాధ్యతగా భావించి



ఎలాంటి ఆలస్యం చేయకుండా ఎన్యుమరేషన్ ఫారాలను బిఎల్ఓలకు అందజేసి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం నారాయణఖేడ్ మున్సిపాలిటీ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదనపు సమాచారం కోసం వార్డు ఆఫీసర్ కృష్ణను 9652132943 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ రక్షణ సేన సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి నియామకం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి:** తెలంగాణ రక్షణ సేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పోరాటం చేయాలనే లక్ష్యంతో పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత, కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి ని సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత్రి శ్రీమతి కల్వకుంట్ల కవిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, కార్యకర్తలను సమన్వయం చేసేందుకు, సంగారెడ్డి నియోజకవర్గంలో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు కృషి



చేస్తానని తెలిపారు. అలాగే, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రక్షణ సేన ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ నియామకాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉన్ని సహకార సంఘం ఎన్నికల్లో డైరెక్టర్ బరిలో బీర్ల శివశంకర్

**జోగిపేటలో నామినేషన్ దాఖలు..**
**సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీ**



**అందోల్, (ప్రజాజ్యోతి):** జోగిపేట ఉన్ని సహకార సంఘం ఎన్నికల సందర్భంగా నామినేషన్ ల పర్వం కొనసాగుతోంది. ఈనెల 21న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో డైరెక్టర్ పదవికి జోగిపేట పట్టణానికి చెందిన బీర్ల శివశంకర్ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఉన్ని సహకార సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో ఎన్నికల అధికారి నిర్మల రాజకుమారికి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన బీర్ల శివశంకర్, సంఘ సభ్యుల ఆశీస్సులతో పోటీలో నిలిచానని తెలిపారు. ఎన్నికల్లో సభ్యులందరూ తనకు మద్దతు ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్‌గా ఎన్నికైతే ఉన్ని సహకార సంఘం అభివృద్ధితో పాటు సంఘ సభ్యుల సంక్షేమం, కులస్తుల ఆర్థిక, సామాజిక బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు సందర్భంగా కుల పెద్దలు రేవెల్లి చెన్నయ్య, కడాల లక్ష్మీనారాయణ, రేవల్లి శివరాజ్‌తో పాటు పలువురు సంఘ సభ్యులు, మద్దతుదారులు పాల్గొన్నారు.

## కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ



**కల్హేర్. 15.జూలై.** ప్రజా జ్యోతి కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్హేర్ గ్రామ సర్పంచ్ కోడి గంగారాం, ఉప సర్పంచ్ పెరుమాండ్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చారి, కళాశాల అధ్యాపక బృందం కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అధ్యాపకులు కూడా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ గడువు తేదీ పొడిగించిన ఎన్నికల సంఘం



**జహీరాబాద్, జూలై 15( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ సంబంధించి ఓటర్లను మరింతగా అవకాశం కల్పించింది. ఎన్నికల సంఘం మంగళ వారం విడుదల చేసిన నోటీసు ద్వారా మరింతగా ప్రజలకు సమయం దొరుకు తుంది కాబట్టి ఈ నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర ఓటర్లకు బిఎల్లో మ్యాపింగ్ విషయంలో గానీ ఫామ్స్ సబ్మిట్ చేసి బి ఎల్ ఓ అందించి ఆన్లైన్లో చేసుకోవాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు ఇద్దరు రాష్ట్రాల నుండి బతకడానికి వచ్చిన తెలంగాణలో అనేక సంవత్సరాల నుండి స్థిరపడి ఉన్న ఓటర్లకు బిఎల్లో మ్యాపింగ్ తప్పనిసరిగా చేసుకోవాలి ఎస్ ఐ ఆర్ ఫామ్ అంటే రాబోయే భవిష్యత్ తరాలకు బంగారు బాట ఒక్కసారి మిస్ అయితే మీకు అనేక విధాలుగా నష్టం చేకూరు తుంది మనదేశంలో ఎక్కడో ఒకచోట 2002 లో ఓటర్ లిస్టులో తన ఓటరు నమోదు లేకపోయినా పర్వాలేదు ఇప్పుడు ఉన్న బియ్యల్లోకు రాము నమోదు చేయాలి అప్పుడే నీకు ఎంక్వైరీ చేసే అవకాశం ఇస్తారు ఓటర్ మహాశయులారా ఎస్ఐఆర్ ని ఈజీగా తీసుకోకండి ఎన్నికల సంఘం ఇచ్చిన గడువు తేదీ వచ్చే నెల మూడో తేదీ వరకు పెంచడం జరిగింది దీనిని పూర్తిగా సద్విని యోగం చేసుకుంటారని తెలంగాణ రాష్ట్ర బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ ఇమ్రాన్ మరియు బీసీ మైనార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కోరడం జరిగింది.

## మధ్యాహ్న భోజన విరామ సమయంలో హరిజనవాడ ప్రీ-ప్రైమరీ పాఠశాలను సందర్శించిన. కల్హేర్ ఎంఈ.ఓ..బి. సురేష్



**కల్హేర్, జూలై 15 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలంలోని హరిజనవాడ ప్రీ–ప్రైమరీ, ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి (ఎంఈఓ) బి. సురేష్ మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, వారికి అందిస్తున్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడిన ఎంఈఓ బి. సురేష్ మాట్లాడుతూ, ప్రీ–ప్రైమరీతో పాటు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. నాలుగు సంవత్సరాలు పూర్తైన (4o) వయస్సు గల పిల్లలను ప్రీ–ప్రైమరీలో తప్పనిసరిగా చేర్పించి, వారందరి వివరాలను (ఉడిస్ )ం పోర్టల్లో సకాలంలో నమోదు చేసి అప్డేట్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను ప్రజలకు తెలియజేసి, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ సూచించారు.

# జహీరాబాద్‌లో టీవైజెఎఫ్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం

## జనం న్యూస్ మోహమ్మద్ ఇమ్రాన్ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్

**జహీరాబాద్, జూలై 15 ( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( టీవై జెఎఫ్ ) యూనియన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులకు ఐడీ కార్డుల పంపిణీకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జానారెడ్డి,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో, టీవైజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమా నికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు లకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమమే టీవైజె ఎఫ్ ప్రధాన లక్ష్య మని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను సంఘటితం చేస్తూ వారి హక్కులపరి రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నా మని తెలిపారు. కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామన్న, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ రాజేశ్వర్, టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగళ్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్




సెక్రటరీ అబు బకర్, ఎన్ఎస్ ఛానల్ ఎండీ నర్సింలు, ఎడిటర్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా టీవైజెఎఫ్ జిల్లా సభ్యురాలు సంగీత, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రవీణ్ కుమార్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, జహీరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వీరేశం,సభ్యులు మహమ్మద్ సర్దార్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నారం 261 ప్రభుత్వ భూములను కాపాడాలి -తహశీల్దార్‌కు కౌన్సిలర్ వినతి..

**గుమ్మడిదల(ప్రజాజ్యోతి)** అన్నారం గ్రామంలోని సర్వే నంబర్ 261లో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి పరిరక్షించాలని గుమ్మడిదల మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ లు బుధవారం తహశీల్దార్ పరమేశ్ కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ భూములపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని వెంటనే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి హద్దులు నిర్ధారించి పరిరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు తదితర ప్రజా అవసరాల కోసం ఈ భూములు ఉపయోగపడే అవకాశం ఉన్నందున వాటిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖపై ఉందని కౌన్సిలర్ లు తెలిపారు. అవసరమైతే ప్రభుత్వ భూమి చుట్టూ మున్సిపాలిటీ తరపున ఫెన్సింగ్ ఏర్పాటుకు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఆక్రమణలకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తహశీల్దార్ కు కలిసిన వారిలో



కౌన్సిలర్ లు నరేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్ రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కల్హేర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్

**కల్హేర్, జూలై 15 (ప్రజా జ్యోతి):** సంగారెడ్డి జిల్లా కల్హేర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ శ్రీ కోడి గంగారాం మరియు ఉప సర్పంచ్ శ్రీ పెరుమాండ్ల మహేష్ మంగళవారం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వడ్డింపు విధానాన్ని పరిశీలించి, చిన్నారులతో కలిసి భోజనం చేసి వారితో ముచ్చటించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వార్షిక తనిఖీలలో భాగంగా బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.

పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలన.

బి.డి.ల్ భానూర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయం: ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: వార్షిక తనిఖీలలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ బి.డి.ల్ భానూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా బి.డి.ల్ భానూర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పటాన్ చెర్వు డీఎస్పీ తో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేస్తూ, సర్వీస్ కాలమంతా ఉపయోగపడే ఈ కిట్ ఆర్టికల్ జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న, స్వాధీనపరుచుకున్న లేదా కేసులకు సంబంధించిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డులను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని, మిస్సింగ్, చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని అన్నారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు అండగా నిలవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామ పెద్దలు, యువతతో సత్సంబంధాలు కలిగి శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ హిస్టరీ షీటర్ల వివరాలను పరిశీలిస్తూ, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు కు భానూర్ పరిసర ప్రాంతం అత్యంత సమీపంలో ఉండటంతో, ఈ ప్రాంతంలో ఐటీ ఉద్యోగులు అధిక సంఖ్యలో నివాసం ఉండే అవకాశం ఉందని, వారి రాకపోకల కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు తరచూ ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తూ, ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించాలని సూచించారు. అదేవిధంగా, ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో పరిశ్రమలు ఉండటంతో వలస కార్మికులు (మైగ్రెంట్ లేబర్) ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఆస్తి సంబంధిత నేరాలు జరిగే అవకాశాలు కూడా అధికంగా ఉంటాయని తెలిపారు. ఆస్తి సంబంధిత నేరాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (క్రైమ్ ప్రోన్ ఏరియాలు) బ్లాక్ స్పాట్లుగా గుర్తించి, పగలు-రాత్రి బీట్ విధుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి, స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించినప్పుడే పోలీస్ శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. మారుతున్న సమాజ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్-2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయి పట్టు సాధించి, నేరాల నియంత్రణలో సమర్థవంతంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డులైన పార్ట్-1 నుండి పార్ట్-5 వరకు ఎలాంటి పెండింగ్ లేకుండా సీసీటీఎన్ఎస్-2.0లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి వర్టికల్ వారీగా విధులు కేటాయించాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు సూచించడం జరిగింది. విధుల పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. వెహికల్ నడిపేటప్పుడు, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయింటెనెన్స్ సంతృప్తికరంగా ఉన్నాయని పేర్కొంటూ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా ఎస్పీ గారి వెంట పటాన్ చెర్వు డీఎస్పీ ప్రభాకర్, బి.డి.ల్ భానూర్ ఎస్.హెచ్.ఓ విజయ్ కృష్ణ, ఎస్ఐ నాగలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి .

మార్ది గ్రామంలో ప్రత్యేక సవరణ ప్రక్రియను పరిశీలించిన తహశీల్దార్ కే. శివ శ్రీనివాస్



**కల్హేర్, జూలై 15. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని మార్ది గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తహశీల్దార్ కే. శివ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడి, ఇంటింటికీ అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా, సరైన వివరాలతో నింపి సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలకు) తిరిగి అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదు కావడంతో పాటు, వివరాల్లోని తప్పులను సరిదిద్దుకునేందుకు ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ విజయవంతం కావాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఓటరు బాధ్యతగా పాల్గొని ఎన్నికల సంఘానికి సహకరించాలని తహశీల్దార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, నరసింహ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎల్ ఉ టి అధికారులను ఆదేశించిన

ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు



**జహీరాబాద్, జూలై 15(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని, శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఎల్ ఉ టి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎల్ ఉ టి అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,సర్పంచ్ లు గోవర్ధన్ రెడ్డి, రాథోడ్ భీమ్ రావు నాయక్, నాయకులు ఇంద్రసేన రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, స్థానిక నాయకు లతో కలిసి ఎమ్మెల్యే మాణిక్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు, తగిన లైటింగ్ వంటి భద్రతా ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. రోడ్లపై ప్రయాణించే ప్రజలకు సురక్షిత మైన వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు అవసరమైన చోట్ల తక్షణమే చర్యలు తీసుకొని ప్రమాదాలను నివారించాలని అధికారులను ఆదేశించారు.

## కాజీపేటలో ఇంటర్ సిటీ రైళ్ల తయారీ

**వరంగల్ :** తెలంగాణలోని కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నెక్స్ట్ జనరేషన్ ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ కేంద్రంగా అవతరించనుంది. రూ. 521 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ పనులు 95 శాతం పూర్తయ్యాయి. గంటకు 130 కిమీ వేగంతో దూసుకెళ్లే ఈ రైళ్లను 300 కిమీ పరిధిలోని నగరాల అనుసంధానానికి వాడనున్నారు. ఐదేళ్లలో 200 రైల్‌సెట్లను తయారు చేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది. ఇక్కడ వందే భారత్ కోచ్‌ల తయారీకీ వీలుండగా.. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రంలో 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ముంబై, ఢిల్లీ, చెన్నై, బెంగళూరు వంటి దేశంలోని ప్రధాన నగరాల మధ్య నడిచే నెక్స్ట్ జనరేషన్ అత్యాధునిక ఇంటర్‌సిటీ ప్యాసింజర్ రైళ్లు త్వరలోనే తెలంగాణ రాష్ట్రం నుంచి పట్టాలెక్కబోతున్నాయి. ఇందుకు సంబంధించి చారిత్రాత్మక రైల్వే ఉత్పాదక కేంద్రంగా మారేందుకు కాజీపేట రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ సర్వసిద్ధమవుతోంది. కాజీపేట కర్మాగారంలో సరికొత్త ఇంటర్‌సిటీ కోచ్‌ల తయారీ కోసం చెన్నైకి చెందిన ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అంతర్జాతీయ టెండర్లను పిలవనుంది. దాదాపు రూ. 521 కోట్ల భారీ అంచనా వ్యయంతో అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమవుతున్న ఈ భారీ రైల్వే ఉత్పాదక కేంద్రం పనులు చివరి దశకు చేరుకున్నాయి. రానున్న కొద్ది నెలల్లోనే ఈ కర్మాగార నిర్మాణ పనులు పూర్తిగా పూర్తి కానున్నాయి.గరిష్ఠంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రూపొందించిన ఈ ఆధునిక రైళ్లను.. ప్రధానంగా 300 కిలోమీటర్ల లోపు ఉండే స్వల్ప, మధ్యస్థ దూర ప్రయాణాల కోసం ఉపయోగించనున్నారు. ఇవి పొరుగున ఉన్న పట్టణాలు, నగరాల మధ్య అత్యంత వేగవంతమైన,

# యువ సంగ్రామ సదస్సు ను జయప్రదం చేయండి

పటాన్ చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది హాజరు..

మోసాలకు చిరునామా కాంగ్రెస్..

నిరుద్యోగ డిక్లరేషన్ అమలులో ఘోర వైఫల్యం..

నిరుద్యోగులను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

ఎస్ ఐ ఆర్ అంశంలో అప్రమత్తంగా ఉండండి..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)** ఎన్నికల ముందు యువజన ప్రకటనలో (నిరుద్యోగ డిక్లరేషన్) నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 18న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సుకు పటాన్ చెరు నియోజకవర్గం నుండి 5 వేల మంది యువత హాజరుకానునట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను ఆయన వెల్లడించారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సరూర్ నగర్ స్టేడియం వేదికగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పిస్తామంటూ నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న.. నేటికి యువజన సంక్షేమంపై ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఉద్యోగ ప్రకటనలు జారీ చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని ఆయన ఆరోపించారు. నిరుద్యోగ యువతను, రైతులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని పేర్కొంటూ, ఈ యువజన సమావేశం ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతుందని ఆయన అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, నియామకాలలో జాప్యం చేయడం ద్వారా ప్రభుత్వం విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి గొంతు కోసిందని విమర్శించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలు, డివిజన్ లు, గ్రామాల నుండి ఐదు వేల మంది యువత సదస్సుకు హాజరు కాబోతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**సర్ పై అప్రమత్తంగా ఉండండి..**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అంశంలో ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తులు నింపని అర్హులైన ప్రతి ఓటర్ ను కలిసి.. దరఖాస్తులు నింపేలా చైతన్యం తీసుకుని రావాలని కోరారు. ఎస్ ఐ ఆర్ అంశంలో పటాన్ చెరు నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు అభివృద్ధికి ఓటు హక్కు అత్యంత కీలకమని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరుకు ఊరట.. ఎస్ఐఆర్‌కు అదనపు గడువు

ఆగస్టు 3 వరకు ఇంటింటి సర్వే..

అర్హులైన ప్రతి ఓటరికి మరో అవకాశం




ఇదీ కొత్త షెడ్యూల్

**అందోల్, (ప్రజాజ్యోతి):** తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఎస్ఐఆర్ షెడ్యూల్‌ను సవరిస్తూ ఇంటింటి సర్వే గడువును ఆగస్టు 3 వరకు పొడిగించింది. ఈ నిర్ణయంతో ఎన్యుమరేషన్ ఫారాలను ఇంకా సమర్పించని లక్షలాది మంది ఓటర్లకు అదనపు సమయం లభించింది.

**సామాన్య ఓటరుకు దొరికిన సమయం**

ఇప్పటికే చాలా మంది ఓటర్లు ఉద్యోగాలు, వ్యవసాయ పనులు, వ్యాపారాల కారణంగా బీఎల్‌వోలను కలవలేకపోయారు. మరికొందరు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసినప్పటికీ సమర్పించడానికి సమయం దొరకలేదు. గడువు పొడిగింపుతో ఇప్పుడు వారు ఎలాంటి ఆందోళన లేకుండా ఫారాలను పూర్తి చేసి బీఎల్‌వోలకు లేదా సమీప హెల్ప్‌డెస్క్‌లో సమర్పించే అవకాశం లభించింది.

**దూర ప్రాంతాల్లో ఉన్న వారికి ఉపశమనం**

ఉపాధి, ఉద్యోగాలు, విద్య కోసం హైదరాబాద్, ఇతర జిల్లాలు, రాష్ట్రాలు, విదేశాల్లో ఉన్న ఓటర్లకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడనుంది. కుటుంబ సభ్యుల ద్వారా ఫారాలు పంపించడం లేదా స్వగ్రామానికి వచ్చిన వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకునేందుకు అదనపు సమయం దొరికింది.

**బీఎల్‌వోలకు పనిభారం తగ్గే అవకాశం**

గడువు పెరగడంతో బీఎల్‌వోలు కూడా తొందరపాటు లేకుండా ఇంటింటి సర్వే పూర్తి చేసి అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించే అవకాశం ఏర్పడింది. ఓటరు జాబితాలో పొరపాట్లు తగ్గి, మరింత సమగ్రంగా జాబితా రూపొందే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

సవరించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 3 వరకు ఇంటింటి సర్వే కొనసాగుతుంది. ఆగస్టు 10న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నారు. అదే రోజు నుంచి సెప్టెంబర్ 9 వరకు క్లెయింలు, అభ్యంతరాలను స్వీకరిస్తారు. అక్టోబర్ 8లోగా వాటిని పరిష్కరించి, అక్టోబర్ 12న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

గడువు పొడిగింపును అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని అందోలు జోగిపేట ఆర్డీవో రమేష్ బాబు ఎన్నికల అధికారులు కోరుతున్నారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్‌వో, బీఎల్‌వో సూపర్‌వైజర్ లేదా హెల్ప్‌డెస్క్‌లో గడువులోగా సమర్పించాలని సూచిస్తున్నారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## గులాబీ రెడ్ పాలిటిక్స్..

**హైదరాబాద్ :** తెలంగాణలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని, ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయడం లేదని ఆరోపిస్తూ.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ పార్టీ బ్లడ్ పాలిటిక్స్(రక్త రాజకీయం) కు తెరదీసింది. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతుల రక్తం చవిచూస్తున్నారని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. సీఎంకు కావాలంటే తమ రక్తం ఇస్తామని, రైతులను ఆదుకోవాలని ఎక్స్ వేదికగా కామెంట్లు చేశారు. అనంతరం.. జూబ్లీహిల్స్‌లోని బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ విద్యార్థి, యువజన విభాగం కార్యకర్తలు రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో పలువురు విద్యార్థులు రక్తం దానం చేశారు. అనంతరం.. ఈ రక్తాన్ని సచివాలయానికి తీసుకువెళ్లి.. సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చి.. నిరసన తెలపాలని నిర్ణయించారు. ఈ క్రమంలో పోలీసులు బీఆర్ ఎస్ విద్యార్థి, యువజన విభాగం కార్యకర్తలను అడ్డుకుని రక్తం బాటిళ్లు, ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఇరు పక్షాల మధ్య తీవ్ర వాగ్యుద్ధం నడిచింది. అయినప్పటికీ.. పోలీసులు మరింత మందిని రంగంలోకి దింపి బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకున్నారు. ఇదిలావుంటే.. అసలు ఇంత రాజకీయం అవసరమా? అనేది పరిశీలకుల మాట. రైతులను ఆదుకునే విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వెనుకబడే ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు. రాజకీయం చేసేందుకు అనేక అంశాలు ఉన్నాయని రైతులకు నీటిని విడుదల చేయకపోతే.. ఆ మేరకు మరో మార్గం ఎంచుకోవాలని చెబుతున్నారు. ఇక, బీఆర్ఎస్ బ్లడ్ పాలిటిక్స్‌పై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. గతంలో బీఆర్ఎస్ పాలకులు రైతులకు సంకెళ్లు వేసి జైలుకు తరలించిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేయడం గమనార్హం. నల్గొండ, మహబూబాబాద్ వంటి జిల్లాల్లో రైతులు.. గిట్టుబాటు ధర కోసం రోడ్డెక్కితే లాఠీలతో ఎలా కొట్టించారో చూడండి.. అంటూ.. నాటి ఫొటోలను పోస్టు చేశారు. అంతేకాదు.. రైతులపై నాడు మంత్రి చేసిన వ్యాఖ్యలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించడం గమనార్హం. మొత్తంగా బీఆర్ ఎస్ బ్లడ్ పాలిటిక్స్ ఎవరికి మేలు చేస్తాయో చూడాలి.

## అభివృద్ధి కోసం కేంద్రాన్ని టార్గెట్ చేసిన సీఎం!

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పార్టీ రాజకీయాలకు అతీతంగా చూడాలని సూచించిన తర్వాత బీజేపీ ఎంపీలు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సమావేశం రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, కేంద్ర నిధులు వంటి అంశాలపై దృష్టి సారించింది. రేవంత్ రెడ్డి ఈ సమావేశం తర్వాత ఢిల్లీ ప్రయాణం వ్యూహం అభివృద్ధి ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. రాజకీయ భేదాలను పక్కన పెట్టి రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేస్తుంది. ఇది సాధారణంగా వ్యతిరేక పక్షాల మధ్య సహకారం అరుదైన సందర్భంలో ముఖ్యమైనది. రాష్ట్ర అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ అనుమతులు, నిధులపై ఆధారపడి ఉండటంతో ఇలాంటి సమన్వయం అవసరం. ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి బీజేపీ ఎంపీలు సమావేశానికి హాజరవడం సానుకూల అంశం. వారు పెండింగ్ ప్రాజెక్టుల అనుమతులు, నిధుల విడుదలపై దృష్టి పెట్టాలని కోరడం రాష్ట్ర సమస్యలపై ఉమ్మడి ఆందోళనను చూపిస్తుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరపడానికి ఒక మద్దతు వేదికగా మారవచ్చు. అయితే ఇది పూర్తి స్థాయి రాజకీయ సహకారం కాదని, నిర్దిష్ట అంశాలపై మాత్రమే సమన్వయం అని అర్థం చేసుకోవాలి. కిషన్ రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ వంటి ప్రముఖ బీజేపీ నాయకులు హాజరు కాకపోవడం ఈ వ్యూహానికి ఒక సవాల్ గా కనిపిస్తుంది. ఇది బీజేపీలో అంతర్గత వ్యూహాలు, వేరే ప్రాధాన్యతలు లేదా రాజకీయ ఒత్తిళ్లను సూచిస్తోంది. ప్రతిపక్షంగా ఉన్నప్పుడు పూర్తి స్థాయి సహకారం ఇవ్వడం కష్టం కావడం సహజం. ఈ గైర్హాజరు రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు పూర్తి మద్దతు లభించకపోవచ్చని, లేదా బీజేపీ వైపు నుంచి వేరే విధానం అనుసరించే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులు, నిధుల కోసం ప్రయత్నించడం ఈ వ్యూహంలో కీలక భాగం. రాష్ట్రాలు కేంద్ర నిధులు, అనుమతులపై ఎంతగా ఆధారపడి ఉంటాయో ఇది గుర్తు చేస్తుంది.